# పత్రికా ప్రకటన

తేది.12.02.2018.

# నిఫ్టీ ల్యాబ్ కంపెనీలో రసాయనిక డ్రమ్ములను దొంగిలించిన 9 మంది నిందితుల అరెస్ట్

***వారి వద్దనుండి సుమారు రూ. 17 లక్షల విలువైన 130 డ్రమ్ముల రసాయనం స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.12.02.18న ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిది, కొండపల్లి, ఐడిఎ రోడ్డు నెంబర్-2లో ఒక గోడౌన్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను గమనించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు మందులు తయారీకి ఉపయోగించు రసాయనిక పదార్థం కలిగిన డ్రమ్ములను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, రూ. 17 లక్షలు విలువ చేసే 130 రసాయనక డ్రమ్ములను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>నిందితుల వివరాలు</u>

**1) విజయవాడ కొండపల్లి శాంతి నగర్‌కు చెందిన కొసిరెడ్డి కనకమహేష్ (31)**
**2) కృష్ణాజిల్లా మైలవరం కొత్తగూడెంకు చెందిన ఉల్లిబోయిన శ్రీనివాసరావు (28)**
**3) కృష్ణాజిల్లా మైలవరం నూజివీడు రోడ్డుకు చెందిన కొత్తపల్లి వెంకట కృష్ణ (29)**
**4) కృష్ణాజిల్లా మైలవరం గణపవరం యాదవబజార్‌కు చెందిన పొదిల కృష్ణ (28)**
**5) కృష్ణాజిల్లా గంపలగూడెంకు చెందిన యద్దనపూడి హరికృష్ణ అలియాస్ హరి (27)**
**6) విజయవాడ కొండపల్లికి చెందిన పోలిశెట్టి చక్రవర్తి (38)**
**7) కృష్ణాజిల్లా జీకొండూరుకు చెందిన బట్టపర్తి సుధాకర్ (27)**
**8) విజయవాడ కొండపల్లి శాంతి నగర్‌కు చెందిన కందుల సుధాకర్ బాబు (33)**
**9) విజయవాడ కొండపల్లి స్టేషన్‌రోడ్డుకు చెందిన అన్నం ఈశ్వరరావు (31)**

విచారణలో...పై నిందితులలో 1) **కొసిరెడ్డి కనక మహేష్ (టాటా మాజిక్ డ్రైవర్), 2) ఉల్లిబోయిన శ్రీనివాసరావు (సీనియర్ ట్రైనీ), 3) కొత్తపల్లి వెంకట కృష్ణ (స్టార్ సూపర్ వైజర్), 4) పొదిల కృష్ణ (సీనియర్ ట్రైనీ), 5) యద్దనపూడి హరికృష్ణ (జూనియర్ ట్రైనీ)** వీరు ఐదుగురు కొండపల్లి ఐడిఎలో నిఫ్టి ల్యాబ్ కంపెనీలో పనిచేస్తారు. **వారితో పాటు 6) పోలిశెట్టి చక్రవర్తి (శ్రీ చక్ర ఎంటర్ ప్రైజెస్ ఓనరు), 7) బట్టపర్తి సుధాకర్ (శ్రీ చక్ర ఎంటర్ ప్రైసెస్‌లో పార్శిల్ ఆపరేటర్), 8) కందుల సుధాకర్ బాబు (హనుమాన్ ఎంటర్ ప్రైసెస్ ఓనర్), 9) అన్నం ఈశ్వర రావు (హనుమాన్ ఎంటర్ ప్రైసెస్ ఓనర్)** వీరు తొమ్మిది మంది తేలికగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఐడిఎలో నిఫ్టి ల్యాబ్ కంపెనీలో తయారు చేయు రసాయనంకు హైదరాబాద్ వైజాగ్‌లలో మంచి గిరాకీ ఉన్నందున వాటిని దొంగిలించి తేలికగా డబ్బులు సంపాదించాలని పై తొమ్మిది మంది కలసి ముందుగా పథకం ప్రకారంగా వేరే కంపెనీలకు రసాయనం డ్రమ్ములను డెలివరీ చేయు సమయంలో వీరు నిఫ్టి ల్యాబ్ కంపెనీలోని డెలివరీ రసాయనం డ్రమ్ములను దొంగతనంగా యాజమాన్యానికి తెలియకుండా ఎక్కువ డ్రమ్ములను లోడు చేసేవారు. ఈ విధంగా వీరు గత కొంత కాలం నుండి రసాయనం డ్రమ్ములను దొంగిలించి వారు అద్దెకు తీసుకున్న గోడౌన్‌లో దాచి ఉంచడం జరిగింది.

ఈ క్రమంలో నిఫ్టి ల్యాబ్ కంపెనీ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారికి వచ్చిన సమాచారం మేరకు ది.12.02.18న ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి, కొండపల్లి, ఐడిఎ రోడ్డు నెంబర్-2లో ఒక గోడౌన్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ. 17 లక్షలు విలువ చేసే 130 రసాయనక డ్రమ్ములను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--